సమస్తమోద కారిణి, విలాసిని, నిరామయ. కావుననే తన్నాశ్రయించిన వారి కారోగ్యము నొసంగును. ఓమనసా! పూర్వోక్తమగు స్వరూపముగల ఆజగన్మాతను నీవు ధ్యానింపుము.

మూ॥ పదాబ్జవన్దినః కవేరియం ప్రమాణికావలీ
మహేశమానసేశ్వరీ గృహేమహాయకల్పతామ్॥ 25

పదారవిందస్తుతి పాఠకుఁడగు గణపతికవిచేత విరచితమగు ప్రమాణికావృత్త నిబద్ధమగు కృతిమాల - మహేశ్వరహృదయేశ్వరీ గృహమున మహోత్సవమును ఘటించుఁగాత!

ఇది సవ్యాఖ్యమగు పందొమ్మిదవ స్తబకము

****



ఓం నమోభగవతే శ్రీరమణాయ

# ఉమాసహస్రము

## (పంచమ శతకము – చతుర్థ స్తబకము)

## వింశ స్తబకము

**అవ:**- ఈ స్తబకమున - యోగనిష్ఠుఁడగు కవిసార్వభౌముడు- సర్వేశ్వరికీ విశ్వమునందుఁగల విభూతులను ప్రతిపాదించుచు, కవితా రామణీయక విసారులును, నిగమాగమసారభూతములును, అగు పరతత్త్వ సాక్షాత్కార సాధనములను గానము చేయుచు, సర్వసారమయి యగు దేవిని స్తుతించుచున్నాఁడు.

మూ॥ ప్రీతివికాసే స్వల్పతమో రోషవిశేషే భూరితరః
అద్భుతహాసో విశ్వసువో రక్షతు సాధుం హన్తుఖలమ్॥ 1

ప్రీతి - వికసించునపుడు, మిక్కిలి స్వల్పమును, రోషము - ప్రకాశించునపుడు, మిక్కిలి యధికమును, అగు జగన్మాతయొక్క ఆశ్చర్యకరమగు హాసము - సజ్జనుని రక్షించుగాత! దుర్జనుని నిగ్రహించుఁగాత!

**ప్రభ:**- జగజ్జననిహాసము - మందతమమగునపుడు (చిరునవ్వుగానున్నపుడు) ప్రేమ - వికసించుచుండును. అది యధికమగునపుడు (అట్టహాసమగునపుడు) రోషము స్ఫురించుచుండును. ఇట్లు ఒక్కటియే యగుహాసము చేత, అల్పత్వ-అనల్పత్వముల నాశ్రయించి - విరుద్ధమగు పని జరుపఁబడుచున్నది. కావుననే హాసము ఆశ్చర్యకరమగుచున్నది. అందు మొదటిదగు చిరునవ్వు - సజ్జనుని, రక్షించుగాత! అనియు, రెండవదగు అట్టహాసము దుర్జనుని శిక్షించుగాతవనియు క్రమముగాఁజెప్పబడినది. కావున నిది - యథాసంఖ్యాలంకారమగుచున్నది.

మూ॥ సజ్జనచిత్తానన్దకరీ సం(శ్రితపాప(వ్రాతహారీ
లోకసవి(త్రీనాకచరీ స్యాన్మమభూయో భ(ద్రకరీ॥ 2

సజ్జన చిత్తానందవిధాయినియు, ఆ(శ్రితజన పాప(ప్రణాశినియు, స్వర్లోకసంచారిణియు, అగు జగజ్జనని - నాకు - అధికమగు కల్యాణమును గలిగించుఁగాత!

మూ॥ అర్చనకాలే రూపగతా, సంస్తుతికాలే శబ్దగతా,
చిన్తనకాలే (ప్రాణగతా తత్త్వవిచారే సర్వగతా॥ 3

**పూజించునపుడు - రూపగత. (మూర్తి విశేషమున (ప్రసన్నయగునది) సంస్తుతించునపుడు- శబ్దగత (శబ్దస్వరూపిణి) ధ్యానించునపుడు - (ప్రాణగత ((ప్రాణమునందుండునది) తత్త్వవిచారమున, సర్వగత (సర్వస్వరూపిణి)**

(ప్రభ:- దేవీరూపము నర్చించునపుడు నే(త్రేం(ద్రియమునకు - దేవీరూపమునందును, స్తో(త్రకర్మము నొనర్చు వాక్కునకు - శబ్దమునందును, ధ్యానము నొనర్చునపుడు మనస్సునకు - (ప్రాణమునందును (ప్రతిష్ఠ (స్థితి) కలుగును. తత్త్వమును విచారించునపుడు మా(త్రము (ప్రజ్ఞ - సర్వ(త్ర - (ప్రతిష్ఠ కలిగియుండును. ఇట్లు - అర్చన - స్తవన - ధ్యాన - తత్త్వ విచారములయందు వానివాని కుచితమగు (ప్రతిష్ఠను పొందినది - భగవతియే! కావున ధ్యేయస్వరూపిణి యగు నామె వైభవమిచటకీర్తింపఁబడినది.

మూ॥ ఉజ్జ్వలరూపే నృత్యకరీ, ని(ష్ప్రభరూపే సుప్తికరీ
గోపితరూపే సిద్ధికరీ, గోచరరూపే బన్ధకరీ॥ 4

శోభమానమగు రూపమున ( ఆకృతి విశేషమునందు) లాస్యము నొనర్చునది. నిష్(ప్రభమగు (నిశ్శోభమగు) రూపమున, ని(ద్రించునది, గూఢమగు (రహస్యమగు) రూపమున (దహరము, సహ(స్రారము, మొదలగు వానియందు)



సిద్ధినిగూర్చునది, గోచరమగు (స్థూలమగు దృశ్య) రూపమున బంధమును ఘటించునది.

(ప్రభ:-లోకమునందలి లావణ్యమంతయు నామెయుజ్జ్వలితమగు నృత్యమే. అట్లని అనుజ్జ్వలమగు వస్తువునందామెలేదని చెప్పఁగూడదు. అచ్చట నామె శోభానిద్ర నొనర్చుచుండును. దహరా కాశమునందును, సహ(స్రారాదికమలముల యందును గూడ నాయమ్మ సిద్ధులనొసంగుచుండును. బాహ్య విషయము (ప్రజ్ఞను స్పష్టముగా బంధించును. అది జ్ఞానము నావరించును. కావుననే యది - జ్ఞాన బంధకము. కావున దేవి బాహ్య విషయ(ప్రసక్తునకు బంధమును ఘటించుచుండునని చెప్పఁబడినది.

మూ॥ అమ్బర దేశే శబ్దవతీ పావకతా తే స్పర్శవతీ
కాఞ్చనవీర్యే రూపవతీ సాగర కాఞ్చ్యాంగన్ధవతీ॥ 5

మంగళస్వరూపిణియగు పరమేశ్వరి, ఆకాశదేశమున - శబ్దవతి. అగ్నిజనకమగు వాయువునందు స్పర్శవతి. కాంచనవీర్యమగు తేజస్సునందు రూపవతి. సాగర కాంచియగు పృథివియందు గంధవతి.

(ప్రభ:- ''శబ్దము కలది కాన శబ్దవతి'' అనువ్యుత్పత్తి యేర్పడుచున్నది. ఆకాశగుణము - శబ్దము, గుణములేని యెడల నాయా కాశాదికముకు గుణిత్వము సిద్ధింపదు. ఇచట పరమేశ్వరి - ఆకాశాదులందున్న శబ్దాదిగుణము గలదిగా (ప్రతిపాదింపఁబడినది. కాఁగా తాదాత్మ్యసంబంధము చేతఁగాని, సమవాయు సంబంధము చేతఁ గాని, ఇంకే సంబంధము చేతఁగాని, భగవతియేఁ ఆకాశాదికమునకు గుణాధాయినిగా వివక్షింపఁబడినది. మఱియు ''శబ్దవతీ'' ఇత్యాదులందున్న 'మతుప్' (ప్రత్యయముచేత పరమేశ్వరికి శబ్దాదికము యొక్క స్వామ్యము చెప్పఁబడినది. ఇట్లు చెప్పుట చేత - దేవియే ఆకాశాదిగుణి స్వరూపమున వర్తించుచున్నదియగును. కావున సర్వ స్వరూపమునుగూడ నామెయే

యగునని కూడగమ్యమగుచున్నది – కావున నా మెయె స్వరూపమగు నాకాశాది దేశమున – శబ్దాదిగుణవతి యగుచున్నదనునది ఫలితము. ''వాయోరగ్నిః'' అను శ్రుతి వలన వాయువు – అగ్ని జనకమగుచున్నది. వాయువునకు స్పర్శము - గుణమగుచున్నది. కావున వాయు స్వరూపిణియగు దేవి స్పర్శ – గుణవతియగును. గనియందు పుట్టిన బంగారము – తేజస్సు యొక్క వికృతియని చెప్పుదురు. కావున- తేజస్సు – సువర్ణమునకు వీర్యమగుచున్నది – రూపము – తేజస్సు యొక్క గుణము. తేజోరూపిణియగు పరమేశ్వరి – రూపగుణవతి యగుచున్నది. ఇట్లే పృథివీ రూపిణియగు నాయమ్మ గంధవతి యగునని గ్రహించునది.

మూ॥ అప్స్వమలానుస్పష్టరసా, చన్ద్రవిభాయాం గుప్తరసా
సంసృతిభోగే సర్వరసా, పూర్ణసమాధావేకరసా॥ 6

నిర్మలములగు జలములయందు – స్పష్టమగు రసము గలది, చంద్రప్రభ యందు – గుప్తమగురసము గలదియు, సంసృతి భోగమునందు (లోక విషయానుభవము నందు) (అనుభవైక వేద్యములును, శృంగారాదులను అగు) సర్వరసములును గలది, పూర్ణ సమాధియందు – ఏకమగు ఆనందరసముగలది.

**ప్రభ:-** పూర్ణసమాధి = సంపూర్ణమును, నిస్తరంగమును, అగుమనో నిశ్చలత.

మూ॥ చక్షుషిదృష్టి శ్శాతతమా, చేతిసిదృష్టిశ్చిత్రతమా।
ఆత్మనిదృష్టి శ్శుద్ధతమా బ్రహ్మణిదృష్టిః పూర్ణతమా॥ 7

నేత్రేంద్రియమునందు తీవ్రతమమగు దృష్టి, మనస్సునందు అత్యద్భుతమగు దృష్టి, ఆత్మయందు శుద్ధతమమగు దృష్టి, బ్రహ్మము నందు పూర్ణతమమగు దృష్టి.

**ప్రభ:-** జగన్మాత – దృగ్వీర్యమును – మనో వైచిత్రియు – నైసర్గిక దృష్టియు, సర్వమును జూచునది కావున, పరిపూర్ణదృష్టియు, నగుచుండునని భావము.



మూ॥ శీర్షసరోజే సోమకలా భాలసరోజే శక్రకలా।
హార్దసరోజే సూర్యకలా, మూలసరోజేవహ్నికలా॥ 8

శీర్షకమలమున (సహస్రారమున) సోమకల, భాలకమలమున (ఆజ్ఞాచక్రమున) ఇంద్రకల ( ఇంద్ర ప్రభయగు విద్యుత్తు) హృదయకమలమున (అనాహత చక్రమున) సూర్యకల, మూలాధారకమలమున అగ్నికల. (అగ్నిజ్వాల)

**ప్రభ:-** సహస్రార కమలమున చంద్రమండలము గలదనునది ప్రసిద్ధము. కావున భగవతియగు దేవి – సహస్రారకమలమున చంద్రకల యగుచున్నది. ఆజ్ఞాచక్ర కమలమగు భ్రూమధ్యమున ఇంద్రకలయని చెప్పఁబడునదియగు తటిత్ ప్రభ – ఆమెయే యని తంత్రవేత్తలు చెప్పుదురు. హృదయము – సూర్యమండలాత్మకమనియు, మూలాధారము – అగ్ని మండలాత్మకమనియు, యోగిజన ప్రసిద్ధము. కావున నామెయే హృదయకమలమున సూర్యకలయు, మూలాధారమున అగ్నిజ్వాలయు, నగుచున్నదని భావము.

మూ॥ స్థూలశరీరే కాన్తిమతీ ప్రాణశరీరే శక్తిమతీ।
స్వాన్తశరీరే భోగవతీ బుద్ధిశరీరే యోగవతీ॥ 9

పాంచభౌతికమగు శరీరమున కాంతిమతి (కాంతిగలది) ప్రాణశరీరమున (భౌతిక జీవనధారణమగు ప్రాణమయ దేహమున) శక్తిమతి (శక్తిగలది) మనశ్శరీరమున భోగవతి. (భోగము గలది) బుద్ధిశరీరమున యోగవతి (యోగము గలది)

**ప్రభ:-** ఈ స్థూల శరీరమునందలి కాంతియు, ప్రాణమునందలి శక్తియు, సుఖదుఃఖోపలబ్ధిసాధనమగు మనస్సునందలి భోగమును, మనస్సుకంటెను గూడ సూక్ష్మమగు బుద్ధియందలి యోగమును, (ఆత్మ స్వరూపనిష్ఠయు), ఆ భగవతికి సంబంధించినవే అని భావము.

మూ॥ సారసబన్ధోరుజ్జ్వలభా కైరవబన్ధోస్సున్దరభా
వైద్యుతవహ్నే రద్భుతభా భౌమకృశానోర్దీపకభా. 10

కమల మిత్రుఁడగు భాస్కరుని యుజ్జ్వలకాంతి, కువలయబంధుడగు చంద్రుని సుందరకాంతి, వైద్యుతాగ్ని యొక్క అద్భుతప్రభ, భౌమాగ్ని యొక్క దీపక (జ్వలన) ప్రభ.

ప్రభ:- సూర్యునియందున్న ఉజ్జ్వల దీప్తియు, చంద్రునియందున్న రమణీయ శోభయు, విద్యుదగ్నియందున్న విచిత్రప్రభయు, భూమియందగునగ్ని యందున్న జ్వలనద్దీప్తియు, పరమేశ్వరియే యగునని భావము.

మూ॥ యోధవ రాణామాయుధభా। యోగివరాణామీక్షణభా॥
భూమిపతీనామాసనభా। ప్రేమవతీ నామాననభా 11

యోద్ధలలో శ్రేష్ఠులగు (వీరుల) ఆయుధ ప్రభ, యోగీంద్రుల దృష్టిప్రభ, భూపతు లసింహాసనప్రభ, ప్రేమవతుల (స్త్రీల) ఆననప్రభ.

ప్రభ:- యుద్ధవీరుల భయంకర మారణాస్త్రముల యందున్న దీప్తియు, యోగారూఢులయందున్న ప్రజ్ఞాస్ఫూర్తియు, ధరానాయకులయందున్న, అధికార వ్యాప్తియు, అనురాగవతుల (స్త్రీల) యందున్న ముఖ వికాసమును మహేశ్వరీ స్వరూపమే యగుచున్నదని భావము.

మూ॥ శస్త్రధరాణాం భీకరతా, శాస్త్రధరాణాం బోధకతా
యన్త్రధరాణాం చాలకతా మన్త్రధరాణాం సాధకతా॥ 12

శస్త్రధరుల భీకరత, శాస్త్రధరుల బోధకత, యంత్రధరుల చాలకత, మంత్రధరుల సాధకత.



ప్రభ:- ఖడ్గధారులగు మనుష్యులు భయమును గలిగింతురు. శాస్త్రవిద్వాంసులు చక్కగా బోధింతురు. యంత్రశాలలయందుఁ బనిచేయువారికి చాలననిపుణత ప్రసిద్ధమైయున్నది. రహస్యాలోచనము నొనర్చువారు సాధింపని సిద్ధులుండవు. వీరియందున్న - భీకరత్వ - బోధకత్వ - చాలకత్వ - సాధకత్వములు, పరమేశ్వరికంటె వేఱు కావని భావము.

మూ॥ గానపటూనాం రఞ్జకతా, ధ్యానపటూనాం మాపకతా
నీతిపటూనాం భేదకతా, ధూతిపటూనాంక్షేపకతా॥ 13

గాన నిపుణులకుఁగల రంజకత, ధ్యాన నిరతులకుఁ గల మాపకత, నీతి చతురులకు గల భేదకత, ధూతి పటువులకుఁ గల క్షేపకత.

ప్రభ:- శ్రోతలు రంజించునట్లు - గీతినిపుణులు గానము చేయుదురు. కావున గానమునకు, రంజకతయేముఖ్యము. నిశ్చలమగు నేకాగ్రమనస్సు చేత నాలోచించు ధ్యాన నిరతులు, సత్యమగు విషయమును నిర్ణయింపఁజాలుదురు. కావున ధ్యానమునకు మాపకతయే (మౌనకారకత్వమే) ముఖ్యము. లోకము నందుఁగాని, రాజ్యతంత్రమునందు గాని, సామాద్యుపాయరూమగు నీతియందు చాతుర్యముగలవారు భేదమును గలిగించుట యందు సమర్థులైయుందురు. కావున సామాదిరూపమగు నీతికి భేదకతయేముఖ్యము. ఇతరులను కదలించుటయందు నేర్పుగలవారికి క్షేపణ సమర్థత యుండును. వారేధూతి పటువులని చెప్పఁబడిరి. ధూతికి క్షేపకతయే ముఖ్యము. ఇట్లు, రంజకతా - మాపకతా - భేదకతా - క్షేపకతా - రూపమున నుండునది పరమేశ్వరియే యగునని భావము.

మూ॥ దీధితిధారా లోకయతాం జీవితధారావర్తయతామ్।
జ్ఞాపకధారాచిన్తయతాం మాదకధారాద్రావయతామ్॥ 14

చూచుచున్న వారికి – దీధితిధార (తేజోధార) వర్తించుచున్న వారికి – (జ్వలజ్జీవనులకు) జీవితధార, ధ్యానించుచున్న వారికి – జ్ఞాపకధార (జ్ఞప్తిధార) (సోమమును) ద్రవింపఁజేయువారికి – మాదకధార.

ప్రభ:- లోకులు – చాక్షుషమగు తేజస్సు చేత వీక్షింతురు గదా. వారి దృష్టియందలి అవిచ్ఛిన్నమగు తేజస్సంతతి – పరమేశ్వరియే. జ్వలింపఁజేయఁబడిన జీవనము గల మనుష్యుల యొక్క జీవితధారయు, ధ్యానము నొనర్చువారికి సంబంధించిన జ్ఞాపకధారయు, (సహస్రారమున) సోమమును స్రవింపఁజేయు యోగులకుఁగాని, బహిర్యాగమున సోమమును పానము చేయు యజమానులకుఁగాని, మదమును జనింపఁజేయునది యగు మాదకధారయు – పరమేశ్వరియే యగుచున్నదని భావము.

మూ॥ మన్త్రపరాణాం వాక్యబలం యోగపరాణాం ప్రాణబలమ్।
ఆత్మపరాణాం శాన్తిబలం ధర్మపరాణాం త్యాగబలమ్.॥ 15

మంత్రజప పరాయణులకు వాక్యబలము, యోగనిష్ఠులకు ప్రాణ బలము, జ్ఞాన నిష్ఠులకు శాంతి బలము, ధర్మపరులకు త్యాగబలము.

ప్రభ:- మంత్రజపప్రధానులగు పురుషులయం దామెయే వాగ్రూపమగు వీర్యమైయున్నది. యోగ పరులయందుండు ప్రాణ రూపమగు బలమామెయే, జ్ఞాన నిష్ఠులకు శాంతి రూపమగు బలము కలుగును. ఆశాంతి – పరమేశ్వరియే, ధర్మపరాయణులకు దానమునకు హేతుభూతమగు త్యజన సామర్థ్యముండును. వారియందున్న త్యాగబలము – పరమేశ్వరికంటె వేఱు కాదని భావము.

మూ॥ సూరివరాణాం వాద బలం, వీరవరాణాం బాహుబలమ్।
మర్త్యపతీనాం సైన్యబలం, రాగవతీనాం హాసబలమ్ ॥ 16



పండిత శిరోమణులకు గలవాద బలవు, వీరవరేణ్యులకుఁగల బాహుబలము, మహారాజులకుఁ గల – సైన్యబలము. రాగవతులకుఁగల హాసబలము.

ప్రభ:-వాదబలము = ప్రవచన సామర్థ్యము, బాహుబలము = భుజపరాక్రమము. సైన్య బలము = సేనయేయగు బలము, హాసబలము = చిరునవ్వునందలి విక్రమము.

మూ॥ వైదికమన్త్రే భావవతీ, తాన్త్రికమన్త్రే నాదవతీ
శాబరమన్త్రే కల్పవతీ, సన్తతమన్త్రే సారవతీ॥ 17

గాయత్ర్యాదిరూపమగు వైదిక మంత్రమున – భావవతి, శ్రీవిద్యాది రూపమగు తాంత్రికమంత్రమున నాదవతి, ప్రాకృత వ్యవహార సిద్ధమగు శాబరమంత్రమున – కల్పవతి, అజపాఖ్యమగు సంతతమంత్రమున – సారవతి.

ప్రభ:- జగన్మాతయే – వేదమంత్రములందలి యర్థము చేత ప్రతిపాదింపఁబడినది. కావున అర్థజ్ఞానము లేకున్ననుగూడ స్వాధ్యాయము (వేదమంత్ర పఠనము) ఫలవంతమగును. అయినను ఆ వేదమంత్రము యొక్క అర్థజ్ఞానము ముఖ్యమైయున్నది. అందలి భావము – పరమేశ్వరికి సంబంధించినదియే. శ్రీ విద్యాదిరూపమగు తాంత్రిక మంత్రమునందామె – నాదస్వరూపము చేత వెలయుచుండును. మంత్రజపపురశ్చరణము వలన పరమేశ్వరీ ప్రసాదము లభించునను అగమవేత్తల సమయము ననుసరించి, తత్సాధకుల యందామె నాదము నభివ్యక్తీకరించును. ప్రాకృతుల భాషచేత సిద్ధించిన శాబరమంత్రమున – ''కల్పము'' అనఁగా ద్రవ్యోపకర ణాది క్రియాకలాపము– ప్రధానమగుచుండును. కావున నందలి కల్పము – జగజ్జననికి సంబంధించినదియే యగుచున్నది. సంతతమంత్రమనఁగా. ఉచ్ఛ్వసిత నిశ్వసితాద్య వేక్షణ రూపమును,

'అజపాఖ్యమును అగు హంస మంత్రము, ఆ మంత్రమున సాధకునకు స్థిరత్వము కలుగును. అస్థిరాంశమే యిచటసారమని చెప్పఁబడినది. ఆ సారము గలది పరమేశ్వరియే యగుచున్నదని భావము. ఇట్లు – భావవతియు, నాదవతియు, కల్పవతియు, సారవతియు, గూడ పరమేశ్వరియే యగునని తాత్పర్యము.

మూ॥ బ్రహ్మముఖాబ్జే వాగ్వనితా, వక్షసివిష్ణోః శ్రీర్లలితా,
శమ్భుశరీరే భాగమితా, విశ్వశరీరే వ్యోమ్నితతా॥ 18

బ్రహ్మదేవుని ముఖారవిందమున వాగ్దేవి. విష్ణుని వక్షస్స్థలియందు లావణ్యమయయగు శ్రీదేవి. శివ శరీరమునందు – అర్ధభాగము నొందిన ఉమాదేవి. విశ్వశరీరమగు ఆకాశమున వ్యాపించిన విశ్వేశ్వరి. ( ఈ రూప భేదములన్నియు లలితకు సంబంధించినవియే.)

మూ॥ భూగ్రహగోలైః కన్దుకినీ, విష్టపధానే కౌతుకినీ,
యావదనన్తం వై భవినీ, ప్రాణిషు భూయసమ్భవినీ॥ 19

భూవ్యాదిగ్రహములును, ఖగోళములును, (నక్షత్రములును) క్రీడాకందుకములుగాఁ గలది. లోకధారణమున కుతూహలముగలది. ఆకాశమునందంతటను విభుత్వము (వ్యాపకత్వము) గలది. ప్రాణుల యందు పునర్జన్మగలది.

**ప్రభ:**- జగన్మాతయగు పరమేశ్వరి – గ్రహ– గోళములతో నాడుకొనుచు, లోకధారణమున కౌతుకము గలిగి, ఆకాశమునందంతటను వ్యాపించి, ప్రాణి రూపమున మాటిమాటికి జనించుచుండునని భావము.

మూ॥ కణ్ఠభవాణ్డేమణ్డలినీ, ప్రాణిశరీరే కుణ్డలినీ,
పామరభావేసల్లలనా, పణ్డితభావే మోదఘనా॥ 20



బ్రహ్మాండమున మండలిని. ప్రాణిశరీరమున (పిండాండమున) కుండలిని. పామరభావమున – సల్లలన. పండితభావమున – మోదఘన.

**ప్రభ:**- సర్వేశ్వరియగు ఉమాదేవి – బ్రహ్మాండమున సూర్యాదిమండల రూపిణి. ప్రాణుల శరీరమున ఆధారశక్తియగు కుండలిని. అజ్ఞానుల యభిప్రాయము నసతియగు కాంత. పండితాభిప్రాయమున, సాంద్రమగు ఆనందమే రూపముగా గలది. అని భావము.

మూ॥ నార్యపి పుంసా మూలవతీ, తన్వ్యపిశక్త్యావ్యాప్తిమతీ,
వ్యాప్తిమతీత్వే గుప్తిమతీ, చిత్రవిచిత్రాకాஉపిసతీ॥ 21

నారియయినను పురుషుఁడే మూలముగాఁగలది. తన్వి (సూక్ష్మ రూపిణియగు సుందరి) అయినను, వ్యాప్తిగలది. (విభ్వి) అంతటను వ్యాపించినను, గూఢమగు స్వరూపము గలది. (కావుననే ఆమె అద్భుతాద్భుతయగు ఒకానొక సతి యగుచున్నది.

**ప్రభ:**- ఇచట నంతటను విరోధముండుట వలన అద్భుతత్వము సిద్ధించుచున్నది. ఇందలి విరోధము, విశ్వేశ్వరికిఁగల అపారవైభవస్వభావము వలన పరిహరింపఁబడును. కావున నిది విరోధాభాసమే యగుచున్నది. (శక్తుఁడగుపురుషుని కామెశక్తిని) అని భావము.

మూ॥ దీధితిరూపా చిత్తమయీ, ప్రాణశరీ రాప్యద్వితయీ,
బ్రహ్మ శరీరం బ్రహ్మవిభా, బ్రహ్మవిభూతి ర్బ్రహ్మపరమ్॥ 22

దీధితిరూప (జ్యోతిస్స్వరూప) యయినను చిత్తమయి, ప్రాణ శరీరమయినను – అద్వితయి. (భేదము లేనిది) బ్రహ్మ శరీర అయినను బ్రహ్మప్రభ. బ్రహ్మవిభూతి యయినను– పరబ్రహ్మము.

ప్రభ:- జ్ఞాన - తేజస్సులకు భేదము లేకుండుట వలనను, జ్ఞానమే చిత్తరూపమున నుండుటవలనను, జ్యోతిస్స్వరూపిణియగు పరమేశ్వరి - చిత్తస్వరూపిణి యగుచున్నది. ఆమె - ప్రాణమే శరీరముగాఁ గలది యయినను ద్విప్రకారము గలది కాదు. (అద్వైతస్వరూపిణియే) ఆజగన్మాత - బ్రహ్మమునకు శరీరమును, ప్రభయుఁగూడ నగుచున్నది. పరశక్తి - బ్రహ్మమునకు సంబంధించిన యైశ్వరీయ విభూతియయినను పరబ్రహ్మము కూడ నగునని భావము.

మూ॥ విష్టపమాతాభూరి కృపా, విష్టపరాజ్ఞీ భూరిబలా
విష్టపరూపా శిష్టనుతా, విష్టపపారే శిష్టమితా॥ 23

విష్టప (లోక) మాతయగు సతి - బహులమగు కారుణ్యము గలది. విష్టపరాజ్ఞియగు విశ్వేశ్వరి బహుశక్తి గలది. శిష్టనుతయగు విష్టపరూప (లోకస్వరూప) విష్టపమున కావలఁగూడ శిష్టినొంది (మిగిలి)యున్నది. ('త్రిపాదస్యామృతంబహిః' అగు బ్రహ్మమేయది.)

ప్రభ:- లోకమాతయగు పరమేశ్వరి తల్లియందుండవలసిన కారుణ్యమంతయుఁ గలిగి, లోకేశ్వరి కుండఁదగిన బలమంతయుఁ గలిగి, శిష్టజనులచే నుతింపఁబడుచు, లోకస్వరూపయై యున్నను కూడ- కాలత్రయమునందును లోకముల కావలఁగూడ నవశేషించి యుండునని భావము. ('శిష్టిమితా' అను నింకొకపాఠము గూడ మూలమునకుఁ గలదు.) (బ్రహ్మరూపమున నాయమ్మయే లోకములకు వెలుపలనున్నది.)

మూ॥ దుర్జనమూలోచ్ఛేదకరీ, దీనజనార్తిధ్వంసకరీ
ధీబల లక్ష్మీనాశకృశం పుణ్యకులం నః పాతుశివా॥ 24

దుర్జనుల యొక్క మూలము నుచ్ఛేదించునదియు, దీనజనులయార్తిని ధ్వంసము చేయునదియు, మంగళస్వరూపిణియు, నగు ఉమాదేవి - బుద్ధియు, బలమును, సంపదయు, నశించుట చేత - కృశించియున్న, మాపుణ్య కులమును రక్షించుఁగాత!



ప్రభ:- మాకులము ననఁగా, 'మానవకులమును' అనిగాని, విశేషించి భారతీయకులమును' అనిగాని, యర్థమును గ్రహించునది.

మూ॥ చన్ద్రకిరీటామ్భోజదృశః, శాన్తిసమృద్ధం స్వాన్తమిమే
సమ్మదయన్తు శ్రోత్రసుఖాః సన్మణిబన్ధాః సూరిపతేః ॥ 25

శ్రవణసుఖములగు పండితసార్వభౌముని సన్మణిబంధములు- చంద్రమౌళిసుందరి యొక్క శాంతి సమృద్ధమగు స్వాంతమును సమ్మదింపఁజేయును గాత!

ప్రభ:-దోషము లేనివియు, గుణము గలవియు, గణపతి బుధరాజవిరచిత మణిబంధవృత్త నిబద్ధములును శ్రవణ శుభగములును, అగు ఈస్తుతులు - పరిపూర్ణ శాంతిగల పరమేశ్వరి మానసమును నానందిపఁజేయు గాతమని తాత్పర్యము.

ఇతి శ్రీమహర్షి రమణభగవత్ పాదాన్తేవాసినోవాసిష్ఠస్య
నరసింహ సూనోః గణపతిమునేః కృతావుమా
సహస్రే వింశః స్తబకః సమాప్తః
సమాప్తంచ పఞ్చమం శతకమ్.

ఇది శ్రీ మహర్షి రమణ భగవత్ పాదశిష్యుఁడు,
వాసిష్ఠగోత్రుఁడు,
శ్రీమత్ పంతుల పేరయశాస్త్రి పౌత్రుఁడు, వేంకటరామబుధేంద్ర
పుత్రుఁడు, లక్ష్మీనారాయణశాస్త్రిచే నాంధ్రీకరింపఁబడిన
ఉమాసహస్రమను స్తోత్రకావ్యమున
ఇరువది స్తబకము (శివ శతకము) సమాప్తము

* * * *